teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 13 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 14 జూన్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## మరోసారి తెరపైకి ఓటుకు నోటు కేసు

### ఓటుకు నోటు కేసుపై నాంపల్లి కోర్టులో జరిగిన విచారణ

### మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ అభ్యర్థన



హైదరాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్): తెలుగు రాజకీయాల్లో కలకలం రేపిన ఓటుకు నోటు కేసు మరోసారి చర్చకు వచ్చింది. శుక్రవారం రోజున ఓటుకు నోటు కేసుపై నాంపల్లి కోర్టు విచారణ జరిగింది. అయితే శుక్రవారం విచారణ నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన అభ్యర్థనను కోర్టు పరిగణలోకి తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఈ కేసులో నిందితులైన సెబాస్టియన్, ఉదయ్ సింహా, వేం కృష్ణకీర్తన్‌లకు మినహాయింపు ఇచ్చింది. మరోవైపు శుక్రవారం విచారణకు సండ్ర వెంకట వీరయ్య, మత్తయ్య హాజరయ్యారు. విచారణ వేగంగా జరిపి కేసును తేల్చాలని వారు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టులో విచారణ పెండింగ్ దృష్ట్యా వాయిదా వేయాలని నిందితుల లాయర్ల కోరగా పైకోర్టులో స్టే పొందాలి లేదా ఇక్కడ విచారణ కొనసాగించాలని కోర్టు పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను జులై 25వ తేదీకి వాయిదా వేసింది.

# రుతుపవనాల జోరు


## తెలంగాణను ముంచెత్తనున్న వర్షాలు

### ఐదు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు

- నేడు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్
- పిడుగులు, ఈదురు గాలులపై ప్రజలకు కీలక సూచనలు
- రోడ్లపై నీరు, ట్రాఫిక్, విద్యుత్ సమస్యలపై హెచ్చరిక
- హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడి



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ముఖ్యమైన హెచ్చరికలు జారీ చేసింది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాబోయే ఐదు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటికే దక్షిణ, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో మేఘాలు కమ్ముకొని, అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలతో పాటు గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులు ఉంటాయని, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. నేడు ఉమ్మడి మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండతో పాటు వికారాబాద్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేయబడింది. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.





# మిస్టర్ రేవంత్‌రెడ్డి..

- ఏసీబీ విచారణ నేపథ్యంలో
- లై డిటెక్టర్ టెస్టుకు వెళ్దాం
- దీనికి మీరు సిద్ధమేనా..
- అంటూ సవాల్ విసిరిన కేటీఆర్
- సోషల్ మీడియా వేదికగా
- సంచలన వాఖ్యలతో పోస్టు

హైదరాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్): ఏసీబీ నోటీసులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసురుతూ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. మిస్టర్ రేవంత్ రెడ్డి.. మన ఇద్దరిపైనా ఏసీబీ విచారణ జరుపుతోంది. ఇద్దరం లై డిటెక్టర్ టెస్టుకు వెళ్దాం, దీనికి మీరు సిద్ధమేనా? అని సవాల్ చేశారు. ప్రభుత్వాన్ని నడపటం చేతగాక ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఈ తరహా నాటకాలు ఆడుతున్నారని తీవ్ర స్థాయిలో

మిగతా 2 లో

# ఉద్యోగుల డీఏ 3.64 శాతానికి పెంచుతూ జీవో జారీ


### ఉద్యోగులకు ప్రభుత్వం భారీ శుభవార్త

### 2023 జనవరి నుంచి వర్తించనున్నట్లు ప్రకటన

హైదరాబాద్, జూన్ 12 (తీన్మార్ న్యూస్): ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం భారీ శుభవార్త చెప్పింది. ఉద్యోగుల డీఏ 3.64 శాతానికి పెంచుతూ జీవో జారీ చేసింది. 2023 జనవరి 1వ తేదీ నుంచి పెంచిన డీఏ వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా, ఇటీవల రెండు డీఏలు ఇవ్వాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించిన



మిగతా 2 లో



## మరోసారి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ

ఫార్ములా- ఈ రేస్ కేసులో ఈ నోటీసులు ఇప్పటికే ఓసారి ఏ1,ఏ2,ఏ3 లను విచారించిన ఏసీబీ

.. వివరాలు 2లో



## నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ లో హెచ్‌సీయు ఐదో స్థానం

దక్షిణాదిన మొదటి స్థానంలో సెంట్రల్ యూనివర్సిటీ

.. వివరాలు 2లో



# టీజీ సీపీగెట్ 2025 నోటిఫికేషన్ విడుదల

- ఈ నెల 18 నుంచి జులై 17 వరకు ధరఖాస్తు అవకాశం
- ఆగస్టు మొదటి వారంలో సీపీ గెట్ ప్రవేశ పరీక్షలు
- టీజీ సీపీగెట్ కన్వీనర్ ప్రొ.ఐ.పాండురంగారెడ్డి

02

## జెనెక్స్ ఇంజిన్లతో విమానాలపై తనిఖీలు నిర్వహించాలి

ఎయిర్ ఇండియాను ఆదేశించిన డిజిసిఎ



.. వివరాలు 2లో



# రాష్ట్రంలో కొత్తగా 571 పాఠశాలలు

ఏర్పాటు చేస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

హైదరాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు మరో గుడ్ న్యూస్ తెలిపింది. రాష్ట్రంలో భారీగా కొత్త ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. పాఠశాలలు పునః ప్రారంభమైన

మిగతా 2 లో




02

## యాదగిరిగుట్టలో పెంచిన సత్యనారాయణ వ్రత టికెట్ ధర

తాజాగా ఉత్తర్వులు జారీ చేసిన ఈఓ వెంకటరావు

## విమాన ప్రమాద మృతులకు సెర్చ్ ఇంజిన్ గూగుల్ నివాళ్లు

- గూగుల్ వెబ్ సైట్ హోం పేజీలో బ్లాక్ రిబ్బన్ తో సంతాపం
- సెర్చ్ బార్ కింద నల్ల రిబన్



02



02

## స్థానిక ఎన్నికలను నిర్వహణ సన్నాహాల్లో సర్కార్

లోకల్ బాడీ ఎన్నికలపై మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు



## రాష్ట్ర వ్యాప్తంగా టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలి

రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

.. వివరాలు 2లో

